తా॥ వాయువు సూర్యతాపముచే దుష్టమగుటంజేసి లూకరోగము జనించు. అదిశాంతి జెందుటకై చింతపండు నెల్లికాయులరసము ఖండశర్కర తేనె వీటిని ప్రత్యేక ప్రత్యేకముగా ఘుటకములోకలిపి పానముచేయవలయు.

### భ్రమరమాక్షిక విషదోష శాంతి.

శ్లో॥ మహిషీనవనీతంచటంకణై స్సహామర్దయేత్ ।
మాక్షికభ్రామరస్యాంతంనాఘుఫేనేంతత్సమం ॥

తా॥ తుమ్మెదలు అడవియీగలు వీటి విషదోషమునకు యెనుమువెన్న వెలిగారము వీటిని సమభాగముగ గ్రహించి మర్దించి శరీరమునకు లేపనము జేసికొనిన మానుటయేగాక నల్లమందుచే జనించిన వికారము సగామానును.

### జంగమ విషదోష శాంతి.

శ్లో॥ వంధ్యాకర్కోటికామూలంఛాగమూత్రేణభావితం ।
నస్యంకాంజికసంపిష్టంవిషాపహతచేతసాం ॥

తా॥ గొడ్డుబీరతీగెను మేకమూత్రముతో మర్దించి అందులో పుల్లనికలిచేర్చి నస్యముచేసిన జంగమ విషదోషము నివర్తించు.

### కోద్రవ ధాన్యదోష శాంతి.

శ్లో॥ కోద్రవాణాంభవేన్మూర్ఛాదేయంక్షీరంసుశీతలం ।
సగుడఃకూశ్మాండకరసోహంతిమదృంసకోద్రవం ॥

తా॥ అరికెఅన్నమును భుజించినందున మూర్ఛగలిగినేని ఆవుపాలతోగాని బూడిదె గుమ్మడికాయరసములో బెల్లమును కలిపిగాని పుచ్చుకొనిన కోద్రవధాన్య భక్షణచే గలిగిన వికారము మానును

### నాగఫేన విషదోష శాంతి.

శ్లో॥ బృహత్సుద్రాసంచూర్ణంపలమాత్రంనిషేవణాత్ ।
నాగఫేనంవిషంయాతిసజీవతిచిరంపుమాణ్॥

తా॥ నాగఫేన భక్షణచే జనించిన దోషము వాకుడురసము ఆవుపాలలో కలిపి యొందొక పలమువంతున సేవించిన నివర్తించుటయుగాక చిరకాలము జీవించు.

మూషికాద్యల్పజంతూ విషదోష శాంతి.

శ్లో॥ భల్లాతార్కపలంముస్తాశపికచ్ఛఫలంతథా ।
రాలసిద్ధార్థపతేషాంచూర్ణధూపప్రభావతః ॥
మూషకామశకామక్షీమత్కుణావిషకీటకాః ।
పలాయంతేగృహాంముక్త్వాయథాయుద్ధేతికాతరః ॥

తా॥ ఎలుకలు దోమలు యీగలు నల్లులు విషజంతువులు యివి నశించుటకై జీడిగింజలు జిల్లేడుకాయలు తుంగముస్తెలు టీటకోవెల కాయలు యాకుతూవము తెల్ల ఆవాలు వీటిని చూర్ణముచేసి గృహములో ధూపమిడిన « యోద్ధనువ భయమునుజెంది బరుగిడువాని చందంబున '' యివి పలాయనంబులగు.

సంష్ట్రివిషదోష శాంతి.

శ్లో॥ త్రిఫలాచందనంకుష్ఠమార్ద్రికంఘృతసంయుతం ।
పానలేపసమాయోగోదంష్ట్రిస్యవిషనాశనః ॥

తా॥ తేనెటీగల విషముచే జనించిన దోషము త్రిఫలములు శ్రీగంధము కోష్ఠు అల్లము వీటిని చూర్ణముచేసి నేతిలో కలిపి పానలేపనములు జేసిన హరించు.

ఉమ్మెత్తవిత్తుల విషదోష శాంతి.

శ్లో॥ వృంతాకఫలబీజస్యరసోద్విపలమాత్రయా ।
భక్షణాద్భక్తధుత్తూరవిషంనశ్యతినిశ్చితం ॥

తా॥ ఉమ్మెత్తవిత్తుల భక్షణచే జనించిన దోషము వాకుడు విత్తులను వుదకము పైచినూరి రసము దీనియందు 4 పలములు సేవించిన హరించు.

వృశ్చిక విషదోష శాంతి.

శ్లో॥ హింగుశ్చార్కపయోఘృష్టోదేయోపరిచదాపయేత్ ।
వృశ్చికస్యవిషంహంతిరజనీంస్యపతిర్యథా ॥

తా॥ వృశ్చిక విషదోషము యింగువ జిల్లేడుపాలు వీటిని సమముగనూరి వృశ్చికదష్టమైనచోట పదేపదే లేపము చేయుచుండినయెడల « సూర్యుడుదయించుటచే అంధకారము తొలంగుభంగి '' తొలగు.

మృగాంక విషదోష శాంతి.

శ్లో॥ గవాంఘృతంసితాయుక్తంమృగాంకస్యచశాంతికృత్ ।
తక్రనచామ్లకరసస్సద్యోవికృతిశాంతికృత్ ॥

తా॥ చిత్రమూలము కరక తాండ్ర యునీరికలు శొంఠి మిరియాలు పిప్పళ్ళు చీలకట్టి బోడతరము వస వోమము మోడి పెద్దసోపు అడవిజులసి అజామోదము కచోరములు ధనియాలు వాయువిడంగములు పెద్దజీలకఱ్ఱ వుమ్మెత్త పుష్కరమూలము సద్యక్షారము యవక్షారము సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము సముద్రలవణము సాంబరలవణము ఇంగల్వకోష్టు యివి దినుసు కొక్కొక్కభాగము పెద్ద పాచరకట్లు 2 భాగములు తెగడ 3 భాగములు నేపాళపువేళ్లు 8 భాగములు నంబ రేణు 4 భాగములు యిటుల వీటినన్నిటినిదంచి చూర్ణించి దీనిని రోగికిచ్చుటకు ముందు, పాచనస్నేహ రేచనాదులచే వానియుదరము శుద్ధియగునటులంజేసి పిదప నీచూర్ణమును యుక్తానుపానములతో నొసంగిన హృద్రోగము పాండురోగము శ్వాస కాసలు భగందరము అగ్నిమాంద్యము జ్వరము కుష్టువు సంగ్రహణి గళగ్రహము మొదలగు సర్వరోగంబులు నశించు.

## మృత్యుంజయరస నిర్మాణ విధి.

శ్లో॥ విషస్యైకంతథాభాగంమరీచంపిప్పలీంకణాం । గంధకస్యతథా
భాగంభాగంస్యాట్టంకణస్యచ । సర్వత్రసమభాగంస్యాద్ద్వింగు
ళస్తుద్విభాగకం । మూర్ఛయేత్ఖల్వమధ్యేతుముద్గమానాంవటీం
చరేత్ । జంబీరస్యరసేనాత్రకార్చ్యంహింగుళశోధనం । రస
శ్చైత్సమభాగస్యాద్వింగుళంనేష్యతేతథా। గోమూత్రశోధితం
చాత్రవిషస్సైరవిశోధితం । మృత్యురూపం జ్వరంహంతిమృ
త్యుంజయరసస్స్మృతః।తీవ్రజ్వరేమహాఘోరేపునుషేయావ
నాన్వితే । పూర్ణమాత్రా ప్రదాతవ్యా విచారీచభిషగ్వరైః ।
స్త్రీబాలవృద్ధక్షీణేషుహ్యర్ధమాత్రాప్రకీర్తితా । అతివృద్ధేచక్షీ
ణేచశిశౌచాల్పవయస్యపి । తూర్యమాత్రాప్రదాతవ్యావ్యవ
స్థానారనిశ్చితా । నవజ్వరేమహాఘోరేయామైకా నాశయే
ద్ధ్రువం।మధ్యజ్వరేతథాజీర్ణేత్రిరాత్రాన్నాశయేద్ధ్రువం । సప్తా
హాత్సన్నిపాతోత్థంజ్వరంజీర్ణకసంజ్ఞకం॥

